# TGCHE Chairman takes part in 'Vigyan Vaibhav 2025'

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) Chairman, Prof V Balakista Reddy, participated in the National Science Day celebrations—Vigyan Vaibhav 2025—organised by the Defence Research and Development Organization (DRDO) at Gachibowli Stadium in Hyderabad. The event was honoured by the presence of Raksha Mantri Rajnath Singh as the Chief Guest, along with the Chief Minister of Telangana, Shri A. Revanth Reddy.

During his speech, Prof Balakista Reddy traced the evolution of law and technology from ancient times to the modern era. He emphasized the increasing importance of aviation and space technology, particularly in the context of, emerging developments in air and space law. Furthermore, he urged the youth to actively contribute to Viksit Bharat 2047, in line with the vision of a developed India, highlighting India's potential as a young and dynamic nation. The celebrations served as a platform to showcase India's advancements in defence research and scientific innovation, reinforcing the nation's commitment to self-reliance and technological progress.



నమస్తే తెలంగాణ
హైదరాబాద్
శనివారం 1 మార్చి 2025
www.ntnews.com

# నేటి నుంచి ఎప్‌సెట్ దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభంకానుంది. లోకల్, నాన్‌లోకల్ కోటాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం, గురువారం జీవో జారీకావడంతో శనివారం నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు లైన్‌క్లియర్ అయ్యింది. టీజీ ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్‌కుమార్, కోకన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ రెండింటికి హాజరయ్యేవారు ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఫీజు చెల్లించాక లావాదేవి నంబర్‌ను జాగ్రత్తగా నోట్‌చేసుకోవాలని తెలిపారు. ఎప్‌సెట్‌ను ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మూడు భాషల్లో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు దరఖాస్తు సమయంలో తమ సెల్‌ఫోన్ నంబర్, లేదంటే తల్లిదండ్రులు/సంరక్షకుల సెల్‌నంబర్‌ను పొందుపరచాలని వివరించారు. ఈ-మెయిల్ ఐడీ తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎప్‌సెట్ సమాచారాన్నంతా ఆయా మెయిల్ ఐడీకే పంపిస్తామని తెలిపారు.

వార్త, హైదరాబాద్, శనివారం 1, మార్చి 2025

# నేటి నుంచి లాసెట్, పిజి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

## ఏప్రిల్ 15 తుది గడువు..

## జూన్ 6న పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సులైన 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2025కి సంబంధించిన టిజి లాసెట్-2025తోపాటు పిజి లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజి లాసెట్-2025 దరఖాస్తులను నేటి(శనివారం- మార్చి 1) నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేశారు. దరఖాస్తులను నేటి నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. లాసెట్, పిజి లాసెట్-2025ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. లాసెట్, పిజి లాసెట్ దరఖాస్తులను మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు స్వీకరించ నున్నారు. అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 15 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో ఏప్రిల్ 25 వరకు, రూ. 1000తో మే 5 వరకు, రూ. 2000తో మే 15 వరకు, అపరాధ రుసుం రూ. 4000తో మే 25 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.

మే 20 నుంచి 25 వరకు దరఖాస్తుల్లో తప్పులను సరిచేసుకోవడానికి అవకాశం కల్పించారు. మే 30 నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను జూన్ 6న ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహించనున్నారు. పిజి లాసెట్, 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం జూన్ 06న మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. టిజి లాసెట్ ఫీజును రూ. 900గా నిర్ణయించగా.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 600గా నిర్ణయించారు. టిజి పిజి లాసెట్ ఫీజు రూ. 1100 కాగా.. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 900గా నిర్ణయించారు.

# నేటి నుంచి ఎప్‌సెట్-2025 దరఖాస్తుల స్వీకరణ

## ఏప్రిల్ 4 తుది గడువు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఇంజినీరింగ్‌తోపాటు, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ కామన్‌నఎంట్రన్స్ టెస్ట్(ఈఏపీ సెట్)-2025 దరఖాస్తుల స్వీకరణ నేటి(శనివారం మార్చి 1) నుంచి ప్రారంభం కానుంది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 25 నుంచి దరఖాస్తులను స్వీకరించాల్సి ఉన్నప్పటికీ.. స్థానికతపై స్పష్టత లేకపోవడంతో దరఖాస్తుల స్వీకరణను వాయిదా వేశారు. విద్యార్థుల స్థానికతకు సంబంధించి జీవో 15ను రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 27న జారీ చేయడంతో దరఖాస్తుల స్వీకరణకు లైన్ క్లియర్ అయింది. దీంతో దరఖాస్తులను నేటి(శనివారం) నుంచి స్వీకరించనున్నారు. ఎప్ సెట్-2025 నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 20న జారీ చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తులను మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 4 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను ఏప్రిల్ 29, 30 తేదిల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 2 నుంచి 5 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహంచనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్‌ను.. మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకు మరో సెషన్‌ను కొనసాగించనున్నట్లు ఎప్ సెట్ అధికారులు ప్రకటించారు.

# మెడికల్ సీటు వచ్చిందనే ఆనందం తీరేలోపే